
# అంధకారంలో శలపాడు గ్రామం.



పొన్నూరు మే 23 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో పలు వార్డుల్లో వీధి దీపాలు గత వారం రోజులుగా వెలగకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాత్రిపూట చీకట్లో గ్రామ ప్రజలు బయటికి రావడానికి భయపడుతున్నారు. రాత్రి అయితే విష సర్పాలు, పురుగులు సంచరిస్తున్నాయని ఆరోపించారు.చీకట్లో ఏ వాహనం ఎటు వస్తుందో కూడా తెలియట్లేదు అని వారు అంటున్నారు. అలాగే వాహనదారులు కూడా ఈ చీకటి వీధుల్లో ప్రయాణించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రటరీ ఎవరు ఈ సమస్యపై స్పందించకపోవడాన్ని గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వెంటనే దీపాలు మరమ్మత్తు చేసి వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలు ఈ సమస్యకు తక్షణ పరిష్కారం లభించాలని కోరుకుంటున్నారు.

## నవ వధువుకు పుస్తె మట్టెలు అందించిన రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ చేవెళ్లజనం రిపోర్టర్ :చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన అమృత యాదయ్యల కుమార్తె సోనీ వివాహం సందర్భంగా శుక్రవారం మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో నవ వధువుకు పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తన వంతుగా సహకారం అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 20 మంది వివాహాలకు పుస్తె మెట్టెలు అందించినట్లు తెలియజేశారు. పేదరికం నుండి నేను నేర్చుకున్న ప్రతిపాఠం నాలో మానవత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. మనం ఎంత సంపాదిస్తే ఏముంది మన అనుకున్నవాళ్ళకి సాయం చేయలేనప్పుడు ఆ సంపాదన వ్యర్థం. మన మంచితనమే మనల్ని రక్షిస్తుందన్నారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ దాతృత్వం గొప్పదని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కొంత తాత్కాలిక విరామం తర్వాత నెమ్మదిగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నాయి.




జనం రిపోర్టర్ :ఈక్రమంలో హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ సంస్థ నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ భారీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటన ద్వారా 995 ఖాళీలను భర్తీ చేయనున్నారు. అర్హత, ఆసక్తి గల బైలడిల ఐరన్ ఓర్ మైన్ కిరందూల్ కాంప్లెక్స్, బచేలీ కాంప్లెక్స్ దంతేవాడ, దోనిమలై ఐరైన్ ఓర్ మైన్‌లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అర్హత గల అభ్యర్థులు జూన్ 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. అభ్యర్థులు పూర్తి వివరాలకు తెలుసుకోవడానికి,ఖాస్తు చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ చూడొచ్చు. మొత్తం ఖాళీల సంఖ్య: 995 బీఐఓఎం కిరందూల్ కాంప్లేక్స్‌లో ఖాళీలు: 389 బీఐఓఎం బచేలీ కాంప్లేక్స్‌లో ఖాళీలు : 356 డీఐఓఎం దోనీమలై కాంప్లేక్స్‌లో ఖాళీలు : 250 భర్తీ చేయనున్న పోస్టులు : ఫీల్డ్ అడెండెంట్ (ట్రైనీ), మెయింటనెన్స్ అసిస్టెంట్ (ఎలక్ట్రికల్/ మెకానికల్) ట్రైనీ, బ్లాస్టర్ గ్రూప్ 2 (ట్రైనీ), ఎలక్ట్రీషియన్ గ్రూప్ 2 (ట్రైనీ), ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ గ్రూప్ 3 (ట్రైనీ), హెచ్ఈఎం మెకానిక్/ ఆపరేటర్ గ్రూప్ 3 (ట్రైనీ), ఎంసీఓ గ్రూప్ 3 (ట్రైనీ), క్యూసీఏ గ్రూప్ 3 (ట్రైనీ), మెషినిస్ట్, ఫిట్టర్, వెల్డర్, ఆటో ఎలక్ట్రీషియన్ తదితర పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇతర ముఖ్యమైన సమాచారం : అర్హత : పోస్టులను అనుసరించి 10వ తరగతి పాసైన వాళ్లు, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. జీతం : ఈ పోస్టులకు ఎంపికైన వారికి నెలకు ఫీల్డ్ అడెండెంట్‌కు రూ.31,850.. మెయింటనెన్స్ అసిస్టెంట్‌కు రూ.32,940.. ఇతర పోస్టులకు రూ.35,040 వేతనం ఉంటుంది. వయోపరిమితి : 18 ఏళ్ల నుంచి 30 ఏళ్లు మధ్య ఉండాలి. ఎంపిక విధానం : ఓఎంఆర్/ కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష ), ఫిజికల్ ఎబిలిటీ టెస్ట్/ ట్రేడ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ 100 మార్కులకు ఉంటుంది. పోస్టులను బట్టి సబ్జెక్ట్ నాలెడ్జ్, జనరల్ నాలెడ్జ్, న్యూమరికల్ అండ్ రీజనింగ్ ఎబిలిటీపై ప్రశ్నలు ఉంటాయి. పోస్టులను బట్టి ఇందులో ప్రశ్నల సరళి మారుతూ ఉంటుంది. దరఖాస్తు విధానం : ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులు ప్రారంభ తేది: మే 25, 2025 దరఖాస్తుకు చివరితేది : జూన్ 14, 2025

## ఉపాధి హామీ సమస్యలపై సమస్యలపై ఈ నెల 30న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకుని ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ రానున్న రోజుల్లో కుదించాలని ప్రయత్నం చేస్తుందని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తూ కూలీలను పనికి దూరం చేస్తున్నాడని దేశంలో 40 శాతం ఉన్న వ్యవసాయ కూలీలకు రెండు లక్షల కోట్ల అవసరమవుతాయని కానీ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఈ సంవత్సరం 83 వేల కోట్లు మాత్రమే కేటాయించి కూలీలకు పనిని దూరం చేసిందని ఈ విధానాలపై కూలీలత తిరగబడాలని పెండింగ్ కూలి డబ్బులు తదితర సమస్యలపై ఈనెల 30న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా ఉంటుందని ఈ ధర్నాకు కూలీలంతా రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు ప్రసాద్ మరియు కూలీలు పాల్గొన్నారు.

## సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల పరిష్కారానికి ఆర్జీ- 1.జి ఎం కార్యాలయం వద్ద ధర్నా.....

### ఐ.కృష్ణ. ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు...



రామగుండం:జనం రిపోర్టర్ :రామగుండం:మే 23. సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పరిష్కారానికి శుక్రవారం ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో ఆర్జీ- 1.జి ఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ,




సింగరేణి సంస్థ లో గత 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసి, అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడెట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు మారుపేర్ల పై ఉద్యోగం చేసిన వారిని, రెండు పేర్లు ఉన్నాయని కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక ఎలాంటి ఉపాధి మార్గం లేక కార్మికుల పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, వారి కుటుంబాల పోషణకు భారంగా మారిందన్నారు. గతంలో మారుపేరుల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ఈనాటికీ మారుపేరుల సమస్యను పరిష్కరించలేదన్నారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జీవిల్బికెవిఎస్ ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. నరేష్, బి.అశోక్,మారుపేర్ల బాధిత సంఘం నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, రామిల్ల. సందీప్, కొమరమ్మ, వెంకటేష్, రాజు, రామగుండం రీజియన్ కార్యదర్శి ఈ. రామకృష్ణ, నాయకులు జి.మల్లేశం చింతల. శేఖర్, ఎస్. ప్రసాద్, ఏ. చంద్రయ్య, ఎం. కొమరయ్య ,ఎడ్ల. రవికుమార్, సదానందం లతో పాటు 30 మంది పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు ను, భూమిక ను అభినందించిన భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి








ఎటపాకమె 23 జనం రిపోర్టర్ : భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ విజేతలను భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ అభినందించడం జరిగింది. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు 73 సంవత్సరాల వయసులో గుండెకు బైపాస్ సర్జరీ అయినప్పటికీ ఆయన కోచ్ అయిన జివి రామి రెడ్డి సహకారంతో, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో మార్చి నెలలో ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకం సాధించడం జరిగింది. ఏప్రిల్ నెలలో మేడ్చల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మళ్లీ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మరో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి మామిడి భూమిక గతంలో జిల్లా స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి ముంబైలో జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ .తను కుడా ఒకప్పుడు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించాను అని చెప్పి, తన తమ్ముడు కూడా జూడో లో స్టేట్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం గుర్తు చేశారు.అప్పట్లో మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందక క్రీడలను విడిచిపెట్టాము అని గతం తెలియ చేశారు.కానీ డివి శంకర్రావు గారికి భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు వెన్నంటి ఉండి తనను ఈ స్థాయికి తీసుకుని వచ్చినందుకు సభ్యులను ప్రత్యేకంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి , సీనియర్ న్యాయవాది పామరాజు తిరుమల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ నమస్కారం....

జనం రిపోర్టర్ :మేము బి.ఎన్.రెడ్డి నగర్ ఫేస్ 3 కాలనీ సంక్షేమ సంఘం నుంచి ఈ ప్రకటన విడుదల చేస్తున్నాం..... మా కాలనీలో శివాలయం ముందు నుంచి వేసి న డ్రైనేజీ లైన్ పై బిఆర్ఎస్ నాయకుడు అరవింద్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం....అయ్యా అరవింద రెడ్డి గారు మీకు ఏమైనా రాజకీయాలు ఉంటే రాజకీయంగా చూసుకోండి అంతేగాని మా కాలనీలో చేసిన అభివృద్ధి పనుల గురించి అబద్దాలను ప్రచారం చేయకండి.... డ్రైనేజీ సమస్యపై పలుమార్లు కార్పొరేటర్ గారికి విజ్ఞప్తి చేయడంతో వారి సూచనల మేరకు జలమండలి అధికారులు డ్రైనేజీని నిర్మించారు.... ఆ డ్రైనేజీ లైన్ కూడా మీ ఇంటి ముందు రోడ్డుకు లింక్ అయ్యి ఉన్నదని మీకు తెలియదా.... మీ ఇంటి వైపు నుంచి వచ్చే వరద ద్వారానే డ్రైనేజీలు పొంగుతున్నాయి అన్న సంగతి మీకు తెలుసా తెలియదా..... మీ రాజకీయం కోసం ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేయడం న్యాయమేనా... కార్పొరేటర్ ఇంటివద్ద డ్రైనేజీ పైపులైన్లు వేశారు అని ఒక అతిపెద్ద అబద్దాన్ని మీరు ప్రచారం చేస్తున్నారు..... కానీ ఆ డ్రైనేజీ పైపులైను మీ ఇంటి ముందు రోడ్డు కు లింక్ అయి ఉన్నదన్న విషయం ప్రజలు గమనిస్తారు. రాజకీయంగా ఎదగాలనుకుంటే ప్రజలలోకి వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలి. కానీ ఒక కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు మరొకచోట జరగని పనులకు లింకు పెట్టి ప్రజల మధ్య వైశాల్యాలను సృష్టించడం సరికాదు ...

**బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ ప్రజలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాం.....**


**సమస్యను అర్థం చేసుకొని అబద్దాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం....**

మా కాలనీలో గత కొంతకాలంగా ఇబ్బందికరంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వారంలో మూడు సార్లు పొంగుతుందని గౌరవ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి నూతన డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించాలని కోరడంతో కార్పొరేటర్ గారు నూతన లైన్ నిర్మించాలని సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి వేయించడం జరుగుతుంది... ఇందులో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు అరవింద్ రెడ్డి ఒక వీడియో పెట్టడం జరిగింది అందులో పక్కనే ఉన్న ఎస్ కే డి నగర్ కాలనీలో నిర్మించవలసిన డ్రైనేజీ లైన్ ను మార్చి కార్పొరేటర్ గారి ఇంటి ముందు వేయించుకుంటున్నారని ఆరోపించడం జరిగింది. అయితే అరవింద్ రెడ్డికి తెలియజేసింది ఏమనగా ఇది ఎక్కడో డ్రైనేజీ లైన్ కాదు కొంతకాలంగా మేము కాలనీవాసులందరం కలిసి కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకువెళ్లి ఆయన చొరవతో నిర్మించుకుంటున్నాము. దయచేసి కాలనీ అభివృద్ధి పనులలో అడ్డుపడకండి మీరు మా కాలనీకి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు... దయచేసి మా కాలనీలో రాజకీయాలు చేయకండి... మా కాలనీలో ఉన్న ప్రతి సమస్య కార్పొరేటర్ గారే పరిష్కరిస్తున్నారు.. అందులో భాగంగానే ఈ డ్రైనేజ్ పైప్ లైన్ కూడా నిర్మిస్తున్నారు... మీరు ఒకసారి వెళ్లి కార్పొరేటర్ గారి ఇంటి ముందు చూడండి వారి ఇంటి వద్ద ఎలాంటి డ్రైనేజీ లైన్ నిర్మించడం లేదు... శివాలయం నుంచి పార్కుకు వెళ్లే దారిలో ఈ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం జరుగుతుంది... దయచేసి మా కాలనీలో చిచ్చులు పెట్టకండి ఇది కేవలం మీ ఆరోపణ దీన్ని మా కాలనీవాసులు అందరం ఖండిస్తున్నాం....

**ఇట్లు**

బి.యన్ రెడ్డి నగర్ ఫేస్ 3 కాలనీ సంక్షేమ సంఘం.... కాలనీ అధ్యక్షులు సాయినికేతన్, ప్రధాన కార్యదర్శి భారత్ లాల్,వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, అడ్వైజర్ %డీ.వీ% రావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ సుమని నాయక్, కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, మల్లేశ్ గౌడ్ కాలనీ సభ్యులు యాదగిరి రావు, వెంకటేశ్వర్లు

## జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్.హైదరాబాద్: మే 23.జనం రిపోర్టర్ :బిల్లింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టాల్ రావురెండు బిల్డింగుల కోసం ఎన్ఓసి ఇవ్వడానికి 8 లక్షల డిమాండ్ చేసిన విట్టాల్ రావుమొదటి విడతలో నాలుగు లక్షల రూపాయలు తీసుకొని మరో నాలుగు లక్షల రూపాయలు ఇస్తేనే ఎన్ఓసి ఇస్తానని చెప్పిన విట్టాల్ రావుతాను అంతా ఇచ్చుకోలేనని ఏసీబీ అధికారులను ఆశ్రయించిన ఫిర్యాదారుడు వెంకట్ రావువిట్టాల్ రావుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న ఏసీబీ డీఎస్పీ శ్రీధర్మూడు చోట్ల దాడులు నిర్వహిస్తున్నా అధికారులు.

## డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధులను అరికట్టడానికి నిర్మూలన కంటే నివారణ మేలు - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు...!



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్.జనం రిపోర్టర్ :హైదరాబాద్: మే 23.:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఏంటోమలజీ సిబ్బంది నిర్వహిస్తున్న ఫాగింగ్ పైలెట్ ప్రాజెక్ట్ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు గురువారం సాయంత్రం డివిజన్ లోని కమలానగర్ కాలనీ లో అధికారులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రానున్నది వర్షాకాలం గనుక ముఖ్యంగా దోమల ద్వారా మలేరియా, మెదడువాపు, చికెన్ గున్య వ్యాప్తి చెందే అవకాశం ఉందని "సీజనల్ వ్యాధులని అరికట్టడానికి నిర్మూలన కన్నా నివారణ మేలని" వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా సంపుల వద్ద, కూలల్లు , డ్రమ్ములు,పూల కుండీలు, పాతబడిన వస్తువుల్లో నీటి నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ మార్పుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ముఖ్యంగా డివిజన్ వాసులందరూ చెత్తాచెదారం బహిరంగ ప్రదేశాల్లో వెయ్యకుండా కేవలం స్వచ్ఛ ఆటోలో మాత్రమే వెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు. పరిసరాల పరిశుభ్రత పట్ల సామాజిక బాధ్యత కన్నా వ్యక్తిగత బాధ్యత ఉన్న రోజే ప్రజలందరూ ఆయుఆరోగ్యాలతో ఉంటారని, కావున ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి గారు, ఏంటోమలజీ అధికారులు %రాజు% రవీందర్ గారు, ప్రసాద్ గారు, మరియు కమలానగర్ కాలనీ అధ్యక్షులు %ఎం% రావు గారు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సుబ్బారావు గారు , భరత్ సింగ్ గారు, మల్లికార్జున్ గారు, వెంకటేశ్వరరావు గారు, దివాకర్ లింగం గారు, మదన్ రెడ్డి గారు, సారంగం గారు , జగదీశ్వర్ గారు, నిర్మల గారు, మహాలక్ష్మి గారు, ఇందిరా గారు, సత్య శ్రీ గారు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..కార్పొరేటర్ గారి కార్యాలయం. హయత్ నగర్ డివిజన్

## లింగంపర్తి లో డ్వాక్రా సంఘాల మహిళలకు అవగాహన సదస్సు



ఏలేశ్వరం,మే23( జనం రిపోర్టర్): ఏలేశ్వరం మండలం లింగపర్తి గ్రామంలో సత్రం పంపు క్రిష్ణాలయం వీధిలో డ్వాక్రా సంఘాల మహిళలకు ఏపీఎం సరస్వతి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు,ఏపీడి జిలాని, డిపిఎంలు వెంకటేశ్వరరావు, బాబురావు, రాయ్,భరత్, కేశవరావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రతి ఒక్కరికి ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని, పరిస్థితులను బట్టి డ్వాక్రా సంఘాలలో పొదుపులు భద్రపరుచుకోవాలని, బ్యాంకులు ద్వారా ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని,సకాలంలో రుణాలు చెల్లించాలని వారు అన్నారు.అంతేకాకుండా 1995వ సంవత్సరంలో ప్రభుత్వం డ్వాక్రా సంఘాలు మొదలు పెట్టడం జరిగిందని, అప్పట్లో ఒక్కొక్క సంఘానికి 10వేలు రూపాయలు బ్యాంకులు ద్వారా డ్వాక్రా సంఘాలకు ఇచ్చేయమని అదే ఇప్పుడు ఒక్కొక్క సంఘానికి 20 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని,డ్వాక్రా సంఘాల ద్వారా ఎటువంటి హామీ పత్రాలు లేకుండా రుణాలు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో హెచ్డి ఏపీఎం అనిల్ కుమార్, ఏపీఎం ఉన్నతి సూర్యనారాయణ, జెడ్ ఎస్ మేనేజర్ రామకృష్ణ, శ్రీనిధి ఏజిఎం ప్రసన్న లక్ష్మి, శ్రీనిధి మేనేజర్ కస్తూరి, సీసీలు స్వరాజ్యం, వెంకట్రావు,వివో ఏలు, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## జాతరతో అమ్మవారి కీర్తిని మరింత పెంచుదాం.ఎమ్మెల్యే నాయకర్.



మొగల్తూరు, మే23 జనం రిపోర్టర్: ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ జాతర మహోత్సవంతో అమ్మవారి కీర్తిని మరింత పెంచుదామని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్డీవో దాసిరాజుతో కలిసి వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ పరిధిలోని నాలుగు గ్రామ పం చాయతీల పరిధిలో జాతరలో ప్రధాన పాత్రపోషించే మూడు సామాజిక వర్గాలు ఐకమత్యంతో భక్తి భావంతో ముందుకు సాగాలని సూచించారు. వివాదాలు, గొడవలు, అల్లర్లుకు తావులేకుండా మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు గ్రామస్థులంతా పూర్తిగా సహకరించాలని కోరారు. అమ్మవారి జాతర సందర్భంగా భక్తితో ఆనం దంగా సంప్రదాయాలను పాటిస్తూ గడపాలన్నారు. ఈ జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని సదుపాయాలు కల్పిస్తే మళ్ళీ జాతరకు మరింత భక్తులు పెరిగే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు సహకరించాలన్నారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ ఉత్సవ కమిటీ ప్రత్యేక అధికారి ఆర్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఈఅమ్మవారి జాతరలో అన్ని సమాజికవర్గాలు మమేకం కావల్సి ఉందని అందరూ సహకరించాలన్నారు. జాతర నిర్వహణకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరడబ్ల్యుఎస్, విద్యుత్, అగ్నిమాపకశాఖల నుండి అవసరమయ్యే సహకారాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ ,ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

